SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 303 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 11, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ



- 8 రోజుల విదేశీ పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధాని
- ఒకే పర్యటనలో మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు
- 2014 నుంచి మోదీకి ఇప్పటివరకు 27 అంతర్జాతీయ పురస్కారాలు

**జులై 10, సమయం న్యూస్:** ప్రధాని మోదీ తన ఎనిమిది రోజుల విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఒకే పర్యటనలో ఏకంగా మూడు దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను స్వీకరించిన ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా బ్రెజిల్, నమీబియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రధాని మోదీకి అందించి సత్కరించాయి. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మోదీ విదేశీ ప్రభుత్వాల నుంచి అందుకున్న అంతర్జాతీయ పురస్కారాల సంఖ్య దీనితో 27కు చేరింది. మొత్తం 8 రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాతో సహా ఐదు దేశాలను సందర్శించారు. గ్లోబల్ సౌత్‌లో భారతదేశ ప్రభావాన్ని పెంచడం, ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడం, ఆర్థిక సహకారాన్ని

తరువాయి 2లో

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌కు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన
- రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలని ప్రభుత్వం స్పష్టీకరణ
- అమిటీ, సెంటినరీ సంస్థలకు యూనివర్సిటీ హోదా మంజూరు



- 17 వేలకు పైగా ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ సిద్ధం

2లో



### నిర్మాణ సంస్థలదే బాధ్యతంటారు..

# నిధులూ ఇస్తారు



- కాళేశ్వరం బ్యారేజీల్లో పరీక్షలపై గందరగోళం
- ద్వంద్వ వైఖరితో అయోమయం

**జులై 10, సమయం న్యూస్:** ఒక పక్క కాళేశ్వరం బ్యారేజీల్లో పరీక్షలకు ప్రభుత్వం నిధుల విడుదల.. ఇంకోపక్క నిర్మాణ సంస్థలే ఖర్చుచేసి పరీక్షలు నిర్వహించాలని నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ.. ఈ ద్వంద్వ వైఖరి ప్రాజెక్టు ఇంజినీర్లను అయోమయానికి

తరువాయి 2లో

## ట్రంప్‌ను టార్గెట్ చేస్తాం..

## ఫ్లోరిడాలోనూ వదలం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక

2లో



2లో

### వాళ్లను భర్తీ చేయడం

# ఏఐ వల్ల కూడా కాదు

- ఏఐతో ఉద్యోగాలపై ఆందోళనల నేపథ్యంలో బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు
- వచ్చే 100 ఏళ్ల వరకు ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు
- ఏఐ కేవలం అసిస్టెంట్ మాత్రమే, పూర్తి ప్రత్యామ్నాయం కాదు
- కోడింగ్‌కు సృజనాత్మకత, మానవ మేధస్సు అత్యంత కీలకం
- ఏఐతో ముప్పుపై తనకూ ఆందోళన ఉందని అంగీకరించిన గేట్స్
- ఏఐని సరిగ్గా వాడితే ఉత్పాదకత, ఖాళీ సమయం పెరుగుతాయి

### సత్యసాయి మహా సమాధిని

# సందర్శించిన సీఎం చంద్రబాబు

- శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొత్తచెరువులో మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం
- పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి చేరుకున్న చంద్రబాబు, లోకేశ్
- సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న ముఖ్యమంత్రి
- సీఎం వెంట కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**జులై 10, సమయం న్యూస్, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు గురువారం నాడు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఈ సం దర్భంగా ఆయన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని సందర్శించి, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కూడా ఈ

తరువాయి 2లో





### భారత క్రికెట్ దిగ్గజం సచిన్ కు

# 'లార్డ్స్'లో అరుదైన గౌరవం

- లార్డ్స్ మ్యూజియంలో సచిన్ టెండూల్కర్ చిత్రపటం ఆవిష్కరణ
- ఇది తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్న సచిన్
- 1983 ప్రపంచకప్‌తోనే లార్డ్స్‌తో తొలి పరిచయమని వెల్లడి
- కపిల్ ట్రోఫీ అందుకోవడమే తన క్రికెట్ ప్రయాణానికి స్ఫూర్తి
- ఇదే మైదానంలో టెస్టు మ్యాచ్‌ను గంట మోగించి ప్రారంభించిన మాస్టర్

భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌కు అరుదైన గౌరవం లభించింది. క్రికెట్ మక్కాగా పేరుగాంచిన ప్రతిష్ఠాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ మ్యూజియంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు

తరువాయి 2లో

## ఐదు దేశాల పర్యటనను
# ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యాలు. బ్రెజిల్‌లో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న మోదీ.. ప్రపంచ ఆర్థిక పాలన, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. అలాగే, అర్జెంటీనాతో వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయం, రక్షణ రంగాల్లో సహకారంపై చర్చించగా.. ఘనా, నమీబియా దేశాల్లో మౌలిక వసతులు, విద్యా భాగస్వామ్యాలపై దృష్టి సారించారు. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడ్డాయి.

## సత్యసాయి మహా సమాధిని
# సందర్శించిన సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తన పర్యటనలో భాగంగా తొలుత కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం, ఆయన నేరుగా పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. అక్కడ ప్రశాంతి నిలయంలోని శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. ఈ పర్యటనలో పలువురు స్థానిక నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు.







The Star Cricket Club team, 1989, at the Lord's cricket ground: Sachin-first row, fifth from left.

## భారత క్రికెట్ దిగ్గజం సచిన్ కు
# 'లార్డ్స్'లో అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఈ పరిణామంపై సచిన్ స్పందిస్తూ, ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని, చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లార్డ్స్ మైదానంతో తనకున్న అనుబంధాన్ని, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "1983లో కపిల్ దేవ్ సారథ్యంలోని భారత జట్టు ప్రపంచకప్ గెలిచినప్పుడే నాకు లార్డ్స్‌తో తొలి పరిచయం ఏర్పడింది. బాల్కనీలో కపిల్ ట్రోఫీని అందుకోవడం చూశాను. ఆ క్షణమే నా క్రికెట్ ప్రయాణానికి నాంది పలికింది" అని సచిన్ ఉద్వేగంగా చెప్పారు. తనను క్రికెటర్‌గా తీర్చిదిద్దిన స్ఫూర్తిదాయక ఘట్టం జరిగిన చోటే తన చిత్రపటానికి స్థానం దక్కడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌ను సైతం సచిన్ లార్డ్స్ మైదానంలో సంప్రదాయ గంటను మోగించి ప్రారంభించిన విషయం తెలిసిందే. క్రీడాకారుడిగా ఎన్నో రికార్డులు నెలకొల్పిన సచిన్‌కు, ఇప్పుడు లార్డ్స్ మ్యూజియంలో చిత్రపటం రూపంలో శాశ్వత స్థానం లభించడం ఆయన కీర్తికిరీటంలో మరో కలికితురాయిగా నిలిచింది. ఇవాళ భారత్, ఇంగ్లండ్ మధ్య లార్డ్స్ లో మూడో టెస్టును సచిన్ గంట మోగించి లాంఛనంగా ప్రారంభించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై
# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం...

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్‌లకు ప్రైవేట్ యూనివర్సిటీ హోదా కల్పిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు. ఈ వర్సిటీలలో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అన్నారు.

# నిర్మాణ సంస్థలదే బాధ్యతంటారు.. నిధులూ ఇస్తారు..

(మొదటిపేజీ తరువాయి)

గురి చేస్తోంది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) తుది సిఫార్సుల మేరకు కాళేశ్వరం బ్యారేజీలకు చేయాల్సిన పరీక్షల పరిస్థితి ఒకడుగు ముందుకు... రెండడుగులు వెనక్కు అన్నట్లు ఉంది. ఒకవైపు పరీక్షలకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసి రెండు వారాలు దాటింది. ఇంకోవైపు పరీక్షలు నిర్మాణ సంస్థలే చేయాలని నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ రాశారు. ఈ లేఖను ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు బ్యారేజీల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు పంపారు. దాంతో నిర్మాణ సంస్థలు, ప్రాజెక్టు ఇంజినీర్లు ఎవరూ పనులకు శ్రీకారం చుట్టలేదు. ఓ బ్యారేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఏకంగా నిధులను మళ్లీ ప్రభుత్వానికి వెనక్కు పంపినట్లు తెలిసింది. మరో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు వెనక్కు పంపాలా లేదా అన్న ఊగిసలాటలో ఏమీ నిర్ణయం తీసుకోలేదని సమాచారం.

**గత నెలలో కసరత్తు**

ఎన్డీఎస్ఏ తుది నివేదికలో చేసిన సిఫార్సుల మేరకు మేడిగడ్డ, అన్నారం, బ్యారేజీలకు చేయించాల్సిన పరీక్షలపై గత నెలలో కసరత్తు జరిగింది. ఎవరు చేయించాలన్నదానిపై చర్చ జరిగినా చివరకు ప్రభుత్వం జోక్యం చేసుకొని మేడిగడ్డ బ్యారేజీకి రూ.7 కోట్లు, అన్నారం బ్యారేజీకి రూ.6.44 కోట్లు, సుందిళ్లకు రూ.6.42 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులను పరీక్షలు చేయాల్సిన సంస్థలకు పంపి పూర్తి చేయాలని సూచించింది. ఒప్పందం ప్రకారం నిర్మాణ సంస్థ పరీక్షలు చేయించాల్సి ఉన్నందున వారికి ఆదేశాలు ఇవ్వాల్సింది పోయి, ఈ పరీక్షలు చేయించడానికి తీసుకొన్న నిర్ణయాన్ని ర్యాటిఫై చేయాలని లేఖ రాయడం సరైంది కాదంటూ జూన్ 19న అప్పటి ఈఎన్సీ(జనరల్) అనిల్‌కుమార్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు లేఖ రాశారు. "బ్యారేజీ నిర్మాణ సంస్థలు కాకుండా మరో ఏజెన్సీతో పరీక్షలు చేయించాలని నిర్ణయించడం ఒప్పందంలోని నిబంధనలకు విరుద్ధం. మరమ్మతు భారం ప్రభుత్వంపై పడకుండా నిర్మాణ సంస్థలే భరించాలి. దీనికి కట్టుబడి పని చేయించండి" అని ఆ లేఖలో సూచించారు. "పని పూర్తయినట్లు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థకు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని గత ఏడాది సెప్టెంబరు నాలుగున ప్రభుత్వం రద్దు చేసింది.

# వాళ్లను భర్తీ చేయడం ఏఐ వల్ల కూడా కాదు

కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఉద్యోగ భద్రతపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రోగ్రామింగ్ ఉద్యోగాలకు వచ్చే వందేళ్ల వరకు ఏఐ నుంచి ఎలాంటి ముప్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని, కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. బిల్ గేట్స్ మాట్లాడుతూ, "ప్రోగ్రామింగ్‌లో డీబగ్గింగ్ వంటి కొన్ని బోరింగ్ పనుల్లో ఏఐ మనకు సాయం చేస్తుంది. అంతేగానీ, మన స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయదు. క్లిష్టమైన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనడమే ప్రోగ్రామింగ్‌లో అసలైన సవాలు. యంత్రాలు దానిని చేయలేవు. కోడింగ్‌కు విచక్షణ, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు తగ్గట్లు సర్దుబాటు కావడం వంటి లక్షణాలు అవసరం. ఈ సామర్థ్యాలు ఏఐలో లోపించాయి" అని వివరించారు. కోడింగ్ రాయడం అంటే కేవలం టైప్ చేయడం కాదని, దాని వెనుక లోతైన ఆలోచన, మానవ మేధస్సు ఉంటాయని ఆయన తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనాలపైనా బిల్ గేట్స్ స్పందించారు. 2030 నాటికి ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు పోయే అవకాశం ఉండగా, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయని ఫోరమ్ పేర్కొంది. ఈ విషయంపై గేట్స్ మాట్లాడుతూ, ఏఐతో ముప్పు పొంచి ఉందనే విషయంలో తనకూ కొంత ఆందోళన ఉందని అంగీకరించారు. అయితే, కృత్రిమ మేధను తెలివిగా వినియోగించుకుంటే మన ఉత్పాదకత పెరగడమే కాకుండా, మరింత ఖాళీ సమయం కూడా లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనూ కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ వంటి రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువని ఆయన అంచనా వేసిన విషయం తెలిసిందే.

## ట్రంప్‌ను టార్గెట్ చేస్తాం..
# ఫ్లోరిడాలోనూ వదలం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక

- **ఇరాన్ సుప్రీంలీడర్ సలహాదారు జావద్ లారిజాని వ్యాఖ్యలు**
- **సులేమానీ హత్యకు ప్రతీకారంగానే ఈ వ్యాఖ్యలు**
- **ట్రంప్‌పై బౌంటీ కోసం 27 మిలియన్ డాలర్ల నిధుల సేకరణ**
- **బెదిరింపులను తీవ్రంగానే పరిగణిస్తున్నట్టు ట్రంప్ వెల్లడి**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ నుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురయ్యాయి. ఫ్లోరిడాలోని ఆయన నివాసంలో సన్‌బాత్ చేస్తున్న సమయంలో డ్రోన్‌తో దాడి చేసి లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఇటీవల ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఈ బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సలహాదారు జావద్ లారిజాని స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ట్రంప్‌నకు ఫ్లోరిడాలోని మార్ ఎ లాగో రిసార్ట్ కూడా ఇక ఏ మాత్రం సురక్షితం కాదు. ఆయన సన్‌బాత్ చేస్తుండగా డ్రోన్‌తో లక్ష్యంగా చేసుకోవడం మాకు చాలా సులభమైన పని" అని ఆయన హెచ్చరించారు. 2020లో ఇరాన్ టాప్ జనరల్ ఖాసిం సులేమానీ హత్య వెనుక ట్రంప్ హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగానే ఈ హెచ్చరికలు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు, 'బ్లడ్ పాక్ట్' అనే ఓ ప్లాట్‌ఫామ్ ట్రంప్‌పై బౌంటీ ప్రకటించి నిధులు సేకరించడం గమనార్హం. ఈ నెల 8 నాటికి ఈ ప్లాట్‌ఫామ్‌లో సుమారు 27 మిలియన్ డాలర్లు పోగయ్యాయి. ఇరాన్ శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుంది. ఈ హత్యాయత్నం బెదిరింపులపై ట్రంప్ స్పందించారు. ఇరాన్ అధికారి వ్యాఖ్యలను ముప్పుగా భావిస్తున్నారా అని మీడియా ప్రశ్నించగా "అవును, నేను ఈ వ్యాఖ్యలను ముప్పుగానే భావిస్తున్నా. అది నిజమో కాదో తెలియదు, కానీ కావచ్చు" అని బదులిచ్చారు. చివరిసారిగా ఎప్పుడు సన్‌బాత్‌కు వెళ్లారని అడగ్గా, నవ్వుతూ తన ఏడేళ్ల వయసులో అని, ఆ తర్వాత తనకు అంతగా ఇష్టం ఉండదని సమాధానమిచ్చారు. ప్రస్తుతం టెహ్రాన్ చర్చలకు రావాలని అమెరికా పిలుపునిస్తుండగా, ఈ బెదిరింపుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయంపై ఎమ్మెల్సీ కవిత హర్షం

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**
- **తెలంగాణ కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన ఎమ్మెల్సీ కవిత**
- **చట్ట సవరణ తర్వాతే ఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిర్ణయం**
- **ఇది బీసీల విజయమని అభివర్ణించిన కవిత**
- **తెలంగాణ జాగృతి పోరాట ఫలితమేనని వెల్లడి**
- **వెంటనే చర్యలు ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచన**





తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు గురువారం ఆమె 'ఎక్స్' వేదికగా తన స్పందనను తెలియజేస్తూ ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ వైఖరిని ఆమె ప్రశంసించారు. ఈ దిశగా అవసరమైన చర్యలను ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ నిర్ణయం తెలంగాణలోని బీసీల విజయమని కవిత అభివర్ణించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ జాగృతి సంస్థ మొదటి నుంచి బలంగా డిమాండ్ చేస్తోందని, కేబినెట్ తాజా నిర్ణయం తమ పోరాటానికి లభించిన స్పష్టమైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత జై బీసీ, జై జాగృతి అనే నినాదాలను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.




## గురువును మించిన తత్వం తపస్సు జ్ఞానం వేరొకటి లేవు

తొగుట జూలై 10 (సమయం న్యూస్) : మండలం లోని పెద్ద మాసాన్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో భక్తి శ్రద్ధలతో గురు పూర్ణిమ వేడుకలు నిర్వ హించడం జరిగింది. "గురు పూర్ణిమ"ను వ్యాస పూర్ణిమ అని కూడా పిలుస్తారు.ఆది గురువు అయినటువంటి వ్యాస భగవానుడు జన్మించిన రోజు "గురుపూర్ణిమ"గా చేసుకుంటాము. అజ్ఞానం తొలగించి జీవిత గమ్యాల నిర్దేశాన్ని తెలిపేది గురువు.జీవిత మార్గదర్శకత్వాన్ని చూపే గురువులను పూజించి వారి ఆశీర్వచనాలను తీసుకోవడం హిందూ సంప్రదాయం. ప్రతి మనిషి జీవితంలో గురువు పాత్ర అసామాన్యమైనది. మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసి, విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలలో భాగంగా వేదాలను నాలుగు భాగాలుగా విభజించి మానవాళికి అందించడమే కాక, పంచమ వేదమైన మహాభారతం, భాగవతం, అష్టాదశ పురాణాలను అందించిన వేద వ్యాసుని జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ప్రతి వ్యక్తి జీవితంలో గురువు యొక్క పాత్రను, అవసరాన్ని విద్యార్థులు గ్రహించి గురువులకు తగిన గౌరవాన్ని ఇవ్వాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించడం జరిగింది. ప్రతి వ్యక్తి జీవితంలో గురువు యొక్క విశిష్టతను, గురు స్థానానికి ఉన్న ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యాసుని పటానికి పూలమాలను అలంకరించి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి, దుర్గా రెడ్డి, పీ.వీ. సత్యకుమార్, మమత, కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.



* గురు పౌర్ణిమ సందర్భంగా సీతంపేట మండలం సీతంపేట గ్రామం KGBV స్కూల్లో జరిగిన ఉపాధ్యాయ తల్లితండ్రుల ఆత్మీయ కలయక కార్యక్రమంలో పాల్గున్న గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గారు.
* గురు పౌర్ణిమ సందర్భంగా సీతంపేట మండలం సీతంపేట గ్రామం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలురు) లో జరిగిన ఉపాధ్యాయ తల్లితండ్రుల ఆత్మీయ కలయక కార్యక్రమంలో పాల్గున్న గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గారు.

సమయం న్యూస్, సీతంపేట మండలం



## గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

* **తెలంగాణ సాంస్కృతిక సారధి కళా ప్రదర్శనలు**

పటాన్ చెరు (జిన్నారం), జూలై 10, సమయం న్యూస్ : తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ జి వెన్నెల డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాలతో సంగారెడ్డి జిల్లా కళాకారులచే ఇందిరా మహిళా శక్తి సంబరాలు పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండ లంలోని దాది గూడెం మండల కేంద్రమైన జిన్నారంలో పొదుపు సంఘాల మహిళలకు ఆట పాట మాట ద్వారా గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు స్వశక్తితో మహిళలు ఎదుగుదలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను కళా ప్రదర్శన ద్వారా వివరించారు ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను రూపొందించి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని పాటల ద్వారా మహిళలకు వివరించారు ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఏపిఎం నరేందర్ సీసీలు బేబీ భారతి సుజాత వివో ఏలు ఓపీలు ఆయా గ్రామ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం సాంస్కృతిక సారధి కళాకారుల బృందం సభ్యులు సునీల్, దుర్గేష్, రమేష్, మల్లేష్, వినేష్, సంధ్య, శంకర్, నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

* **సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**
* **కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే**



నిజామాబాద్, జూలై 10 (సమయం న్యూస్) విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టి.ఐ లలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు, ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృత నిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐ.టి.ఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్ లు ఉన్నారు.

## వయోవృద్ధుల మల్టీ డే కేర్ సెంటర్ కొరకు దరఖాస్తుల స్వీకరణ




భద్రాద్రి కొత్తగూడెం జూలై 10 (సమయం న్యూస్) : జిల్లాలో వయో వృద్ధుల కొరకు మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నడుపుటకు స్వచ్ఛంద సంస్థలు మరియు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జే.యమ్.స్వర్ణలత లెనిన తెలియజేశారు.

1. మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నిర్వహించే వారు తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ 2001 లేదా ద కంపెనీస్ యాక్ట్ 1956 లేదా ఇండియన్ ట్రస్టు యాక్ట్ 1882 ద్వారా రిజిస్టర్ అయి ఉండాలి.
2. ఎన్.జి.ఓ. లేదా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లేదా చిల్డ్రన్స్ హోమ్ లేదా షెల్టర్ హోమ్స్ నిర్వహించడంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.
3. ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ బ్లాక్ లిస్టులో ఉండడం, ఫైనాన్సియల్ ఫ్రాడ్ కేసుల్లో ఉండటం వంటి దరఖాస్తులు తిరస్కరించబడును.

ఆసక్తి గల ఎన్జీవో లేదా సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ పెట్టుకొనుటకు దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయం, ఐ.డి.ఓ.సి. పాల్వంచ నందు ఈ నెల 15 వ తేదీ లోగా అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయు చున్నాము. వివరముల కొరకు 630 198 1960, 833 100 6010 నంబర్లను సంప్రదించగలరు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

* **జిన్నారంలో జీవనజ్యోతి జ్యోతిర్లింగ క్షేత్రం సందర్శన**
* **ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
* **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





పటాన్ చెరు(జిన్నారం), జూలై 10, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన జిన్నారంలో నిర్మిస్తున్న జీవనజ్యోతి జ్యోతిర్లింగ ఆలయ నిర్మాణ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి గురువారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమని ఆయన అన్నారు. జీవనజ్యోతి జ్యోతిర్లింగం ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.దేవాలయ నిర్మాణాలు ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాలు నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో పరమతసహనం పొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గురు పీఠంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు!

* **ముఖ్య అతిథులుగాఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!**
* **భక్తులకు అన్నదానం నిర్వహించిన రమణ గౌడ్ దంపతులు.!!!**





శివంపేట్ జులై 10 (సమయం న్యూస్) : గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని గూడూరు గురు పీఠంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి, సాయిబాబా ఆలయాల్లో ప్రముఖ్య వేద పండితులు వామన్ శర్మ సమక్షంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రత్యేక పూజలు, హోమం, సాయిబాబా కీర్తనలతో పాటు మధ్యాహ్న హారతి లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మాజీ మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ రాజ్యం బిక్షపతి, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రాజశేఖర్ గౌడ్, నాగేశ్వర్ రావు,, కొత్తపేట యాద గౌడ్, లక్ష్మీ నరసయ్య, భాస్కర్, పైనం సందీప్ రాజశేఖర్ గౌడ్, ఆంజనేయులు, ముద్ద గళ్ళ రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు తీపికబురు.. తెలంగాణ ఆర్టీసీలోకి 422 కొత్త బస్సులు




రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆర్టీసీ తీపికబురు చెప్పింది. ఈ మేరకు కొత్తగా 422 బస్సులను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లుగా వెల్లడించింది. ఇప్పటికే కాలంచెల్లిన 294 పల్లె వెలుగులు, 88 మెట్రో డీలక్స్‌లను, 17 ఎక్స్ప్రెస్ లు, 22 డీలక్స్‌ల స్థానంలో కొత్త బస్సులను రోడ్లపై సందడి చేయనున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో బస్సులలో ఆక్యుపెన్సీ పెరగడంతో ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందదుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. 13 నుంచి 15 లక్షల కి.మీ తిరిగినా లేదా 15 ఏళ్ల కాలం దాటిన బస్సులను ఆర్టీసీ ఇక నుంచి పక్కన పెట్టనుంది.

## వెలగని వీధిలైట్లు..!

* **అంధకారం లో కాలనివాసులు.**
* **పట్టించుకోని అధికారులు..**

రాయపోల్, జూలై 10: మండల కేంద్రం రాయపోల్ లోని ఎస్సీ కాలని 4వ వార్డులో వీధిలైట్లు వెలగడం లేదు.దాదాపు రెండు నెలల నుండి కాలని వాసులు వీధిలైట్లు వెలుగకా అంధకారం లోనే ఉంటున్నారు. ఈ విషయాన్ని అధికారులు దృతికి తీసుకెళ్లినా ఫలితం లేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే విషపు పురుగులు వస్తాయేమోనని భయం తో బిక్కు, బిక్కు మంటూ గడుపుతున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## తీగలను తాకుతున్నా.. తీసేవారేరి...

రాయపోల్, జూలై 10: మండల కేంద్రం రాయ పోల్ లోని బీసీ కాలని 8 వ వార్డు లో రోడ్డు ప్రక్కన విద్యుత్ స్తంభానికి తీగ జాతి మొక్క అల్లుకుంది.దీనివల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం,విద్యుత్ ఘాతం సంభవించే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి తీగలను తొలగించాలని స్థానికులు,ప్రజలు కోరుతున్నారు.



## పరిశుభ్రత పై పట్టింపేది..

రాయపోల్, జూలై 10: రాయపోల్ మండల కేంద్రంలో పారిశుధ్య తీరు అస్తవ్యస్తంగా తయారయింది. బిసి కాలనీ 8వ వార్డు లోని రోడ్డు దగ్గర సగం కుడిపిన బాయిబొంద లో కొంత మంది చెత్తా, చెదారం పడేయడం తో చుట్టు ప్రక్కల వారికి దుర్వాసన రావడం తో పాటు రాత్రి సమయంలో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.అసలే వర్షాకాల. అధికారులు దృష్టి సారించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



## నూతన ఎస్సై మానసకు అభినందనలు

రాయపోల్, జూలై 10 రాయపోల్ మండల నియమితులైన కుంచం మానస ను మండలంలోని ముంగీస్ పల్లి ఎస్సీ కాలని వాసులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రమొల్ల స్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్దూరి ఎల్లం, ప్రచార కార్యదర్శి కొనింటి రాజు, కోశాధికారి కొనింటి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు మద్దూరి యాదగిరి, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింలు, జోగు స్వామి, గణేష్, మన్నె రమేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం కొత్త కంటైనర్లు

హైదరాబాద్‌లో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వం రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. చాలా మంది కార్మికులు, పేదలు, కాలేజీ స్టూడెంట్స్ ఈ క్యాంటీన్లలో భోజనం చేస్తుంటారు. అయితే ఇవే క్యాంటీన్‌లను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చడంతో పాటు భోజనం మాత్రమే కాకుండా టిఫిన్స్ కూడా అందుబాటులోకి తీసుకు రావాని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇడ్లీ, ఉప్మా, పులిహోరలను టిఫిన్స్‌గా మెనూలో చేర్చాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే క్యాంటీన్ల సంఖ్య తక్కువగా ఉండటం, కంటైనర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో కొత్త క్యాంటీన్లను నగరంలో ఏర్పాటు చేస్తున్నారు. 139 ప్రాంతాల్లో రూ.11.43 కోట్లతో కంటైనర్లను ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ క్యాంటీన్లలో భోజనంతో పాటు టిఫిన్స్ కూడా రూ.5కేఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఉభయ సభలు సజావుగా సాగడానికి అందరూ సహకరించాలి

* **అసెంబ్లీ మీడియా సలహా కమిటీ తొలి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్.**
* **అసెంబ్లీ కమిటీ హాల్ లో జరిగిన మీడియా అడ్వైజరీ కమిటీ తొలి సమావేశం**
* **హాజరైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





హైదరాబాద్ జూలై 10(సమయం న్యూస్). : ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు అన్నారు. తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ మొదటి సమావేశం బుధవారం నాడు శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణా చారి మరియు సభ్యులు ఈ పాల్గొన్నారు. ముందుగా కమిటీ చైర్మన్, కో చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గారు, చైర్మన్ గారు, మంత్రి గారు, సెక్రటరీ గారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణా చారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ శ్రీగుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. శాసన సభ, శాసన మండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ, శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విదంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

# టి యు ఎఫ్ ఐ డి సి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

* **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జూలై 10(సమయం న్యూస్) : తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TUFIDC) పనుల పురోగతిపై గురువారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరధిలోని పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకమని, నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో రెండు ప్యాకేజీలకు సంబంధించి మొదటి ప్యాకేజీకి రూ.5.40 కోట్లు, రెండవ ప్యాకే జీకి రూ.5.10 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో BT రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్, తదితర పనులకు సంబంధించి. ఈ పనులను వచ్చే ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో EE పీర్ రాజు, నరసింహ రెడ్డి, DEలు, EEలు ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి, అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## జాతీయ చేనేత పురస్కారం-2024కు

# ఎంపికైన వారిని సన్మానించిన మంత్రి తుమ్మల.నాగేశ్వర్ రావు

- **జాతీయ చేనేత పురస్కారం-2024కు ఎంపికైన వారిని సన్మానించిన మంత్రి తుమ్మల. నాగేశ్వర్ రావు**
- **చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాల వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయాలి - మంత్రి తుమ్మల**
- **స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేసే మహిళ శక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి - మంత్రి తుమ్మల**
- **అన్ని ప్రభుత్వ శాఖలు మరియు కార్పోరేషన్ల నుండి వచ్చే ఏడాది కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవాలి - మంత్రి తుమ్మల**
- **టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి ఫలితాలు రాబట్టండి- మంత్రి తుమ్మల**



హైదరాబాద్ జూలై 10(సమయం న్యూస్) : చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పనీతీరుపై చేనేత జౌళిశాఖ అధికారులతో మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు సమీక్ష నిర్వహించారు. జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ గారు, జౌళి శాఖలో అమలుకాబడుతున్న వివిధ పథకాల అమలు గురించి మంత్రిగారికి వివరిస్తూ.. ''తెలంగాణ నేతన్న పొదుపు పథకంలో భాగంగా ఇప్పటివరకు 33,913 మంది చేనేత కార్మికులు నమోదు చేసుకున్నారు. ఈ పథకంలో భాగంగా చేనేత కార్మికులు తమ వేతనంలో 8శాతం మొత్తాన్ని బ్యాంకులలో జమచేస్తే ప్రభుత్వం 16 శాతం మొత్తాన్ని RD11 ఖాతాలలో జమచేస్తుంది.నేతన్నభద్రతలో భాగంగా వయస్సుతో సంబంధం లేకుండా ప్రమాదవశాత్తు గాని, సహజ మరణం పొందిన కార్మికుల నామినీలకు రూ. 5 లక్షలు భీమా అందించడం జరిగిందని, 14.08.2024 నుంచి ఇప్పటివరకు మరణించిన 194 మంది చేనేత కార్మికుల నామినీలకు రూ. 9.70 కోట్ల ప్రభుత్వ సాయం అందించి, వారి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ నేతన్నకు భరోసా పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 48.8 కోట్లు కేటాయించడం జరిగింది. నేత కార్మికుల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, నమోదు పూర్తికాగానే ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఆదేశాల మేరకు జియో ట్యాగ్ మగ్గం మీద పనిచేస్తున్న చేనేత కార్మికులకు నిర్ణయించిన వార్పుల ఉత్పత్తి మేరకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు సంవత్సరానికి 6 వేలు రెండు విడుతలు అందచేయడం జరుగుతుంది. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ కోసం 33 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం చేసిందని, ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5691 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారని, త్వరలోనే వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి, నిధులు విడుదల చేయడం జరుగుతుంది'' అని మంత్రిగారికి వివరించారు.మంత్రిగారు మాట్లాడుతూ... ''అన్ని ప్రభుత్వ శాఖలు మరియు కార్పోరేషన్ల నుండి వచ్చే సంవత్సరానికి సంబంధించి వారికి అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవాలి. ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వ శాఖలకు దుస్తుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలి. అదేవిధంగా టెస్కో నుండి సంఘాలకు వస్త్రాల ఉత్పత్తికి వర్క్ ఆర్డర్లను వెనువెంటనే అందచేసి, సకాలంలో వస్త్రాల ఉత్పత్తి జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాలి. నేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలి. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేసే మహిళశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి. ఉత్పత్తి త్వరితగతిన పూర్తి చేయడానికి పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలి.చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి, చేనేత కార్మికుల ఖాతాలలో వెంటనే నిధులు జమ చేయాలి. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి లాభాల బాటలో నడిపించడానికి తగు చర్యలు తీసుకోవాలని, నష్టాలలో ఉన్న టెస్కో షోరూంలను.. లాభాలలో ఉన్న షోరూంలలో విలీనం చేయాలి. అదేవిధంగా తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ సంస్థలో మానవ వనరులను సక్రమంగా వినియోగించుకొని, సంస్థను అభివృద్ధిభాటలో నడిచేటట్టుగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా సంస్థకి వివిధ కళారూపాలు తయారుచేసి అందచేసే చేతివృత్తి కళాకారులకు నిరంతరం ఉపాధి లభించేటట్టు తగిన ప్రణాళిక చేసి అమలుపరచాలి. వేములవాడ నూలు డిపో ద్వారా నేత కార్మికులకు అవసరం మేరకు నూలు అందుబాటులో ఉంచాలి. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (IIHT)ని హైద్రాబాద్ నుండి యాదాద్రి జిల్లా పోచంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన సంవత్సరంలోగా ఏర్పాటు చేయాలి '' అని మంత్రిగారు అన్నారు.

*** జాతీయ చేనేత పురస్కారం-2024కు ఎంపికైన వారిని శాలువాతో సన్మానించిన మంత్రి తుమ్మలః**

భారత ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం 2024కి ఎంపికైన యాదాద్రి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్ ను జౌళిశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జాతీయ చేనేత అవార్డుకు ఎంపికయి చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచి, తెలంగాణ రాష్ట్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవడం గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 19మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో మన తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు రావడం అభినందనీయం. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందని, చేనేత కార్మికుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న గ్రామాలు

* **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు(జిన్నారం),జూలై 10, సమయం న్యూస్ : నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పథంలో గ్రామాలు దూసుకెళ్తున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని కొడకంచి గ్రామంలో 62 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు గురువారం శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కొడకంచి గ్రామంలో 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.



41 లక్ష రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, 11 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలు అనుగుణంగా ప్రణాళికల రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సొంత ఇంటి కలను సహకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, మాజీ గ్రామ సర్పంచ్ శివరాజ్, వడ్డే కృష్ణ, నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతినీ మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది

* **కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్**

తొగుట, జూలై 10 (సమయంన్యూస్) మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి మరియు తుక్కాపూర్ పంచాయతీ సెక్రెటరీ నర్సింగరావులతో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రెంకల స్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ చిక్కుడు గోపాల్ ముదిరాజ్. కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.అనంతరం వాళ్ళు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్క ఒక్క మొక్క నాటడమే కాకుండా వాటిని రక్షించే బాధ్యత కూడా మనమే తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కే.యూ వి.సి కి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎన్.ఎస్. ఎస్. కో ఆర్డినేటర్

ఒంగోలు జులై 10(సమయం న్యూస్) : గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వర గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే.విద్య వికాసానికి మూలం.జీవనాన ఉషస్సు కలిగించి, శాశ్వతమైన తేజస్సు అందించేది విద్య. తన జ్ఞానకాంతులతో ప్రకాశించే దివ్య చైతన్య స్ఫూర్తి గురువు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి శిష్యుల అంతఃకరణాల్ని శుద్ధిచేసే మహితాత్మ స్వరూపమైన గురువు,జ్ఞానశక్తితో ఉదాత్తమైన యుక్తితో శిష్యుల అభ్యున్నతిని ఆకాంక్షించే త్రిమూర్తుల ఆకృతి గురువు. మేధాశక్తి,ధర్మదీక్ష, ఆధ్యాత్మిక పరిణతి, జ్ఞాన పటిమలతో వ్యాసమహర్షి సారస్వత విజ్ఞానాన్ని పరిపుష్టం చేశారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి వ్యాస జయంతి ఆదిగురువు భగవత్ స్వరూపులు వేద వ్యాసుల జన్మ తిథి సందర్భంగా గురుపూర్ణిమ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం నందు ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఈ సందర్భంగా తమ పూర్వ గురువు,ప్రస్తుత ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తిని మర్యాద పూర్వకంగా కలుసుకుని గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన నుంచి ఆశీర్వచనాలు పొందారు.ఈ సందర్భంగా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ తాను ఆంధ్రా యూనివర్సిటీ నందు విద్యార్థి నాయకునిగా ఉన్న కాలంలో



తమకు ఎన్నో అమూల్యమైన సూచనలు, సలహాలను అందించిన ప్రొఫెసర్ మూర్తి తమ అభ్యున్నతి కోసం ఆంధ్రా యూనివర్సిటీలో సోషల్ వర్క్ విభాగం అధిపతి, పరిశోదక మార్గదర్శి, తాత్వికుడు ప్రొఫెసర్ ఆర్. డి.సంపత్ కుమార్ తో కలిసి తమ మార్గదర్శకునిగా, మెంటార్ గానూ ఎంతగానో సహాయ సహకారాలు అందించిన ఘనత ప్రొఫెసర్ మూర్తికే దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తోబాటు ప్రస్తుత ఓ.ఎస్డి, ఏ.కే.యూ కళాశాల పూర్వపు ప్రధానాచార్యులు ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు ఉన్నారు.



## గురు పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు

పటాన్ చెరు, జూలై 10, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ లో గల సాయిబాబా దేవాలయంలో గురువారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గురు పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ప్రాంగణంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.ఓ డైరెక్టర్ మన్మీత్ కౌర్ హైదరాబాద్ పర్యటన 2BHK గృహ నిర్మాణాల పై పరిశీలన

గురువారం కొల్లూరు లో డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన మన్మిత్ కౌర్

హైదరాబాద్, జూలై 10 (సమయం న్యూస్) : ప్రధాన మంత్రి కార్యాలయంలో డైరెక్టర్గా పని చేస్తున్న మన్మీత్ కౌర్ రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గురువారం జీహెచ్ఎంసీ పరిధిలోని పలు 2BHK గృహ నిర్మాణ ప్రాజెక్టులను పరిశీలించారు. డైరెక్టర్ మన్మీత్ కౌర్ గారు కోల్లూరు ఫేస్2లో నిర్మించిన 15,660 గృహాలు, అలాగే దూల నాగపల్లి లో నిర్మించిన 1,544 గృహాలను స్వయంగా సందర్శించారు. ఆమె వెంట జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్, హౌసింగ్ శాఖ



ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. పరిశీలన సందర్భంగా లబ్ధిదారులతో ప్రత్యక్షంగా ముఖాముఖీ చర్చించి, వారికి అందుతున్న వసతులు, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాలు ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలను తెలుసుకున్నారు. కోల్లూరులో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు గురించి లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించారు. బుధవారం న్యూఢిల్లీ నుండి హైదరాబాద్‌కు వచ్చిన డైరెక్టర్‌కు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఇలాంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హౌసింగ్ ఎండి గౌతమ్ లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అంతేగాక, డైరెక్టర్ ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇందిరా నగర్, బన్సీలాల్‌పేట్, జీవీఎం కాలనీల్లో నిర్మించిన 2BHK గృహ సముదాయాలను కూడా సందర్శించారు. బుధవారం సాయంత్రం ఆమె హౌసింగ్ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో సమీక్ష చేశారు.



## సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా ముక్కపల్లి రాజు

రాయపోల్, జూలై10 మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ముక్కపల్లి రాజు మాదిగ ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియమించినట్లు సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా సిద్దిపేటలో నియామక పత్రం అందజేశారు. అనంతరం ముక్కపల్లి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సిద్దిపేట జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మందకృష్ణ మాదిగ, జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, సిద్దిపేట జిల్లా ఎంఎస్పీ అధ్యక్షులు పేర్క పరశురాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ బలోపేతానికి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కృషి చేస్తానన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరంతరం ఎమ్మార్పీఎస్ ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.





## గురు పౌర్ణమి పర్వదిన సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు.!

* **భక్తులకు అన్నదానం నిర్వహించిన మొగుడంపల్లి ఉమారాణి భాస్కర్ పుణ్య దంపతులు!!**

శివంపేట్ జూలై 10 (సమయం న్యూస్) : దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తి పీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహా పూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, స్థానిక మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కొడకంచి రవి గౌడ్, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఫిలిం మేకర్‌ల కోసం స్క్రీన్ అకాడెమీ ఆవిష్కరించిన స్క్రీన్

హైదరాబాద్ 10, జూలై (సమయం న్యూస్): భారతీయసినిమారంగంలోవర్ధమానగొంతుకలకు ప్రోత్సాహం కల్పించే దిశగా లాభాపేక్షరహితమైన స్క్రీన్ అకాడెమీని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ మరియు స్క్రీన్ ఆవిష్కరించాయి. ఈ అకాడెమీకి లోధా ఫౌండేషన్ యొక్క ఫౌండింగ్ ప్యాట్రన్ అభిషేక్ లోధా దీనికి ఉదారంగా తోడ్పాటు అందించారు. ఎఫ్టీఐఐ (పుణె), ఎస్ఆర్ఎఫ్టీఐ (కోల్‌కతా), విజ్లింగ్ ఉడ్స్ (ముంబై)లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలకు చెందిన ప్రతిభావంతులైన

SCREEN academy
Founder Patron LODHA FOUNDATION

ఫిలిం విద్యార్థులకు, ముఖ్యంగా ఆర్థికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వారికి, ఈ అకాడెమీ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఫెలోషిప్‌లను అందిస్తుంది. పరిశ్రమలో సీనియర్లు, ప్రతిష్ఠాత్మకమైన కాన్ మరియు ఆస్కార్ వంటి పురస్కారాల గ్రహీతలైన గునీత్ మోంగా, పాయల్ కపాడియా, రసూల్ పోకుట్టి తదితరులు విద్యార్థులకు మాస్టర్‌క్లాస్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రొఫెషనల్ గైడెన్స్ ద్వారా తోడ్పాటు అందిస్తారు.

**అకాడెమీ ప్రత్యేకతలు:**

టాప్ ఫిలిం విద్యార్థులకు వార్షికంగా ఫుల్లీ ఫండెడ్ ఫెలోషిప్‌లు. భారతదేశపు దిగ్గజ ఫిలిం స్కూల్స్‌తో భాగస్వామ్యం.ప్రముఖ ఫిలిం ప్రొఫెషనల్స్‌తో మెంటార్‌షిప్, స్క్రీన్ అవార్డ్స్‌ను కూడా పర్యవేక్షించడం, పటిష్టపర్చడం. అవార్డుల మదింపు ప్రక్రియ సముచితంగా, విశ్వసనీయంగా ఉండేలా రెసిడెంట్ క్రిటిక్స్ ప్యానెల్ ఏర్పాటు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఫిలిం ఇనిస్టిట్యూట్లకు చెందిన పలువురు ప్రముఖులు, అకాడెమీ ఏర్పాటును స్వాగతించారు. "ముంబైతో సినీ పరిశ్రమకు అవినాభావ సంబంధం ఉంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఏర్పాటు చేసిన స్క్రీన్ అకాడెమీతో భారతీయ సినీ పరిశ్రమకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నాను" అని ఫడ్నవీస్ తెలిపారు. "వినోదం, సాంస్కృతిక రంగాల్లో శ్రేష్ఠతను సాధించే దిశగా స్క్రీన్ అకాడెమీ ఒక కీలక ముందడుగు. ప్రతిభావంతులకు ఆర్థికంగానే కాకుండా అన్ని రకాలుగా తోడ్పాటు అందించగలిగే వ్యవస్థను మేము తీర్చిదిద్దుతున్నాం" అని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ అనంత్ గోయెంకా పేర్కొన్నారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదగడంలో తోడ్పాటు అందించేందుకు లోధా ఫౌండేషన్ కట్టుబడి ఉంది. స్క్రీన్ అకాడెమీతో జట్టు కట్టడం మాకు సంతోషకరమైన విషయం" అని అభిషేక్ లోధా తెలిపారు.



## వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా చండీ హోమం

పటాన్ చెరు(గుమ్మడిదల), జూలై 10, సమయం న్యూస్ : గురు పూర్ణిమ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గూడెం లో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం చండీ హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయకమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో, గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి దంపతులు పాల్గొని హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేందర్ రెడ్డి దం పతులకు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇక్రిసాట్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం

*** స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు(రామచంద్రపురం), జులై 10, సమయం న్యూస్ : పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జాతీయ రహదారికి ఆనుకొని డైమండ్ పాయింట్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రహదారి విస్తరణలో భాగంగా ఇక్రిసాట్ రైల్వే ఫెన్సింగ్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, జాతీయ రహదారి సంస్థ అధికారులతో



కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని డైమండ్ పాయింట్ హోటల్ వద్దగల బాబాసాహెబ్ అంబే ద్కర్ విగ్రహాన్ని మరొక చోటుకు తరలించాల్సి వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఆయా దళిత సంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం విగ్రహ ఏర్పాటునకు తుది నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అతి త్వరలో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డిఈ రామకృష్ణ, సీనియర్ నాయకులు నాగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు రుద్రారం శంకర్, కావలి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



## 'ఆయిల్ పామ్' రైతులకు బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత

నిజామాబాద్, జూలై 10(సమయం న్యూస్) : జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నరైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు: జిల్లా కలెక్టర్

బాసర జులై 10(సమయం న్యూస్) : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఛాంబర్లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' పనులను పరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి తినుబండారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి గోవర్ధన్, ఓ ఎస్ డి మురళి దర్శన్, ఇన్చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

*** అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**

నిర్మల్, జులై10 (సమయం న్యూస్) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకూడదని,



మండలాల వారీగా మార్కింగ్, గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన వారు నిర్మాణం చేయని పక్షంలో ధృవీకరణ తీసుకుని వారి పేర్లు తొలగించాలన్నారు. అవసరమైన వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలని తెలిపారు. ఫీవర్ సర్వేలు, ఔషధాల సరఫరా, రోగనిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని, మహిళా సంఘాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే నాటిన మొక్కల పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకల్యాణి, జడ్పీ సీఈఓ గోవింద్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలు, భూములను కాపాడాలి

**– జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ జూలై 10(సమయం న్యూస్) : మావల మండలం, భట్టిసావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అగ్రాజా టౌన్ షిప్ రాజీవ్ స్వగృహ భూ సేకరణ కు సంబంధించిన స్థలాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి ఆర్డిఓ వినోద్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి రాజీవ్ గృహ జనరల్ మేనేజర్ ఇతర సిబ్బంది కి తగు సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి అక్రమ ఆక్రమణలూ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## హస్తినాపురం డివిజన్ లో అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయాలని వినతి

జులై 10(సమయం న్యూస్) : జిహెచ్ఎంసి కార్యాలయంలో గురువారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యే చేయాలని కోరారు ఇందిరా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయల భోజన మరియు టిఫిన్ పథకం టీకేఆర్ చౌరస్తా వద్ద మరియు హస్తినాపురం సెంట్రల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది దానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు తెలపడం జరిగింది. అదే విధంగా హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, గణేష్ నగర్, శ్రీ రమణ కాలనీ, అగ్రికల్చర్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలో రోడ్లకు సంబంధించి నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయాలని దానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు సుమారు 50కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు




మంజూరు చేయడమే కాకుండా పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. సందర్భంగా మేయర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తిరుమలలో ఘనంగా గురు పౌర్ణమి గరుడసేవ

ఆషాఢ పూర్ణిమను గురు పౌర్ణమిగా జరుపుకుంటారు. ఈ రోజున దుర్గాదేవిని శాకాంబరీ దేవిగా అలంకరించడంతో పాటు అన్ని దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గురువారం టీటీడీ గరుడవాహన సేవ నిర్వహించింది. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల సమయంలో శ్రీమలయప్పస్వామివారు గరుడ వాహనంపై తిరుమాఢవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.



గరుడవాహనంపై వచ్చిన స్వామివారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. అడుగడుగునా హారతులు పట్టి.. గోవింద నామస్మరణ చేశారు.

# అర్హులకు సామాజిక భద్రత పింఛన్ లను పంపిణీ చేయాలి

*** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగాం జులై 10 సమయం న్యూస్) : అర్హులైన వారందరికీ పెన్షన్లు అందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ.. సెర్ప్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు, మున్సిపల్ కమిషనర్ కు, బిల్ కలెక్టర్ లకి,పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, టెక్నికల్ స్టాఫ్ కు, ఎన్ ఎఫ్ బి ఎస్ సిబ్బందికి చేయూత పింఛన్ల పైన అవగాహన సదస్సు జరిగింది. ఈ



సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరై మాట్లాడుతూ.. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ స్కీం నందు జనగామ జిల్లాను ముందంజలో నిలబెట్టాలన్నారు. అర్హులైన పింఛన్దారుల వివరాలను పోర్టులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. వృద్ధులు,దివ్యాంగులు వితంతువులు,నేత కల్లుగీత, బీడీ కార్మికులకు,ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు చేయూత పెన్షన్ల రూపంలో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెర్ప్ పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావు... పెన్షన్ల వివిధ రకాలైన అర్హత అలాగే సాంకేతిక సమస్యలు ఉండే...ఇన్యా ఓట్ స్పౌజ్, డార్మెంట్ అకౌంట్స్,శాశ్వత వలస తదితర అంశాల పైన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చేయవలసిన పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,డి ఆర్ డి ఏ పీడీ వసంత,అదనపు డి ఆర్ డి ఏ నూరుద్దీన్, DPM తదితరులు పాల్గొన్నారు.

# ‘ఇందిరమ్మ ఇళ్ల’లో ఎంపీలకు 40 శాతం కోటా ఇవ్వండి: రేవంత్ కు రఘునందన్ లేఖ

* **లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు 40 శాతం కోటా కేటాయించాలని రఘునందన్ వినతి**
* **పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకు ఈ అవకాశం కల్పించాలని సూచన**
* **దీనివల్ల లబ్ధిదారుల ఎంపిక మరింత పారదర్శకంగా ఉంటుందని వ్యాఖ్య**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పార్లమెంటు సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు 40 శాతం కోటా కేటాయించాలంటూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈరోజు ఓ లేఖ రాశారు. ఈ నిర్ణయం ద్వారా పేదలకు మరింత న్యాయం జరుగుతుందని ఆయన



అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని రఘునందన్ రావు తన లేఖలో పేర్కొన్నారు. అందువల్ల, ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో తమకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని మొత్తం 17 మంది ఎంపీలకు ఈ కోటాను వర్తింపజేయాలని ఆయన సూచించారు. దీనివల్ల లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత, పారదర్శకత పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎంపీగా పనిచేశారన్న విషయాన్ని రఘునందన్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులను ఇందిరమ్మ ఇళ్ల పథకంతో అనుసంధానించడాన్ని ఆయన స్వాగతించారు. తన అభ్యర్థనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# వైద్యుల సూచన మేరకు యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

* **హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్**
* **వైద్యుల సూచన మేరకే ఆసుపత్రిలో అడ్మిట్**
* **కొనసాగుతున్న తదుపరి వైద్య పరీక్షలు**
* **ఇటీవలే చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన మాజీ ముఖ్యమంత్రి**
* **వారం రోజుల విశ్రాంతి అనంతరం మళ్లీ చేరిక**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఆసుపత్రిలో చేరారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఆయన హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు



నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్, చికిత్స అనంతరం ఈ నెల 5న డిశ్చార్జ్ అయ్యారు. ఆ సమయంలో రక్తంలో షుగర్, సోడియం స్థాయులను పర్యవేక్షించేందుకు ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. డిశ్చార్జ్ సమయంలో వారం రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, ఆ తర్వాత తదుపరి పరీక్షల కోసం మళ్లీ రావాలని సూచించారు. వైద్యుల సలహా మేరకు వారం రోజుల విశ్రాంతి అనంతరం కేసీఆర్ మళ్లీ ఆసుపత్రికి వెళ్లారు.

# కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

* **కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్**
* **మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**
* **బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన**
* **ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టీకరణ**

కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో,



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ‘ఎక్స్’ వేదికగా కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. “ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ బుల్డోజర్” అంటూ ప్రస్తుత పాలనను అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలేసి, ప్రజలు అడగని బుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరం నుంచి మారుమూల పల్లెల వరకు బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, తెలంగాణ ప్రజలు మేల్కోవాలని “జాగో తెలంగాణ జాగో” అంటూ పిలుపునిచ్చారు.

# మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్నారు బీఆర్ఎస్‌పై ఎంపీ చామల ఆగ్రహం

* **కేటీఆర్, హరీశ్ రావు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్నారని ఆరోపణ**
* **కేటీఆర్ కేవలం ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ స్థాయి కాదని వ్యాఖ్య**
* **చర్చకు కేసీఆర్‌ను తీసుకురావాలని కేటీఆర్‌కు సవాల్**
* **రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో కేసీఆర్ ముంచారని విమర్శలు**

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి కేటీఆర్‌కు లేదని, ఆయన కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని వ్యాఖ్యానించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం ఆయన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వానికి సవాల్ విసరాల్సింది ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అని, కేటీఆర్ కాదని అన్నారు. నిజంగా దమ్ముంటే



కేటీఆర్ తన తండ్రి నుంచి ప్రతిపక్ష హోదా తెచ్చుకుని మాట్లాడాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మిగులు బడ్జెట్‌తో అధికారం చేపట్టిన కేసీఆర్, రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని ఆరోపించారు. ఆ నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదని అభిప్రాయపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన 299 టీఎంసీల నీటిని పదేళ్ల పాలనలో ఎప్పుడూ పూర్తిగా వాడుకోలేకపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక గత ఏడాది 280 టీఎంసీలు వాడుకున్నామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అంగీకరించబోమని, ఆరు నూరైనా దాన్ని అడ్డుకుని తీరుతామని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే 60,000 ఉద్యోగాలు భర్తీ చేసిందని, గత ప్రభుత్వం కేవలం నోటిఫికేషన్లకే పరిమితమైందని ఆయన విమర్శించారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి.. తేల్చుకుందాం రేవంత్ రెడ్డికి కవిత సవాల్

* **మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చిద్దామన్న కవిత**
* **ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని తీవ్ర విమర్శ**
* **స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్**
* **డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రైల్ రోకోకు పిలుపు**
* **భద్రాచలం ఐదు గ్రామాల సమస్యపై మంత్రి తుమ్మల చొరవ చూపాలని సూచన**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ ప్రతి సవాల్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ “ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి, తేల్చుకుందాం” అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా ‘రైల్ రోకో’ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో



బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం ఆలయ భూముల పరిశీలనకు వెళ్లిన ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడని ఆమె వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రతి పనిలో ఝాన్సీరెడ్డి జోక్యం చేసుకుంటున్నారు : సొంత పార్టీ ఎమ్మెల్యే ఆగ్రహం





పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిపై సొంత పార్టీకే చెందిన సీనియర్ నేత, తొర్రూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలో ఝాన్సీరెడ్డి ఆధిపత్యం శృతి మించుతోందని, దీనివల్ల పాలకుర్తిలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ “ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ప్రజలకు మేలు చేయాలనే తపన ఉన్నప్పటికీ, ఝాన్సీరెడ్డి ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటూ ఆమెకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ఆమెను స్వేచ్ఛగా పనిచేయనివ్వడం లేదు” అని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎన్నో ఇబ్బందులు పడి పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలను, నాయకులను ఇప్పుడు పూర్తిగా పక్కనపెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో యశస్విని రెడ్డికి వ్యతిరేకంగా పనిచేసిన వారే ఇప్పుడు ఝాన్సీరెడ్డికి అత్యంత సన్నిహితులుగా మారారని తిరుపతి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. “అందరినీ కలుపుకుపోవడంలో విఫలమయ్యారు. నేను అమెరికా నుంచి ఝాన్సీరెడ్డిని రాజకీయాల్లోకి రమ్మని ఆహ్వానించాను. కానీ ఆ తర్వాత వారి తీరు మారింది. ఈ విధానం మార్చుకోవాలని ఎన్నోసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు” అని ఆయన తెలిపారు.

# చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

## : అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

* **రుణమాఫీ కోసం రూ. 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**
* **రాష్ట్ర వ్యాప్తంగా 5,691 మంది కార్మికులకు లబ్ధి**
* **ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను వేగవంతం చేయాలని తుమ్మల సూచన**

చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాల కోసం



సెప్టెంబర్ నెలలోపే ఆర్డర్లు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే అందిన ఆర్డర్లకు సంబంధించిన వస్త్రాలను వేగంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, ‘మహిళా శక్తి’ చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,691 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారని, వెరిఫికేషన్ పూర్తి కాగానే నిధులు విడుదల చేస్తామని వివరించారు. ‘నేతన్నకు చేయూత’ పథకం కింద 194 మంది మృతుల కుటుంబాలకు రూ. 9.70 కోట్లు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం, 2024 సంవత్సరానికి గాను జాతీయ చేనేత పురస్కారాలకు ఎంపికైన పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్‌లను మంత్రి తుమ్మల శాలువాతో సత్కరించారు. తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం గర్వకారణమని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# కల్తీ కల్లు ఘటన.. 44కి చేరిన బాధితులు: మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్: కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.



## హెచ్‌సీఏ అంశం, జగన్మోహన్ రావు అరెస్టుపై
# స్పందించిన అజారుద్దీన్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో సంచలనం రేగింది. ఉచిత ఐపీఎల్ టికెట్ల కోసం సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీని బెదిరించారనే ఆరోపణలతో పాటు, నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ కేసుల్లో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకోవడం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీ యాంశమైంది. దీనిపై హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు, టీమిండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ స్పందించారు. ప్రస్తుత కమిటీని తక్షణమే రద్దు చేసి, మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన అజారుద్దీన్, హెచ్‌సీఏ అధ్యక్షుడి అరెస్ట్ ఆ సంస్థకే పెద్ద అవమానమని అన్నారు. ఐపీఎల్ టికెట్ల విషయంలో అదనపు టికెట్లు ఇవ్వాలని ఒత్తిడి చేయడం, అందుకు ఒప్పుకోకపోతే వేధించడం దారుణమని అన్నారు. గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి ఆటపై దృష్టి సారించాలని ప్రస్తుత సభ్యులకు ఆయన సూచించారు. అవకాశం వస్తే హెచ్‌సీఏ బాధ్యతలను మళ్లీ స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అజారుద్దీన్ ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డిని సీఐడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్ రావు నకిలీ పత్రాలు సమర్పించినట్లు సీఐడీ అధికారులకు ఫిర్యాదు అందింది.

# ఒకే ఓవర్లో 'డబుల్ బ్రేక్' ఇచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి

* లార్డ్స్‌లో భారత్-ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు ప్రారంభం
* టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్
* ఒకే ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి
* ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలీ ఇద్దరూ ఔట్
* లంచ్ విరామానికి ఇంగ్లండ్ స్కోరు 87/2
* క్రీజులో రూట్, పోప్ జోడీ



ఇంగ్లండ్‌తో చారిత్రక లార్డ్స్ మైదానంలో జరుగుతున్న మూడో టెస్టులో యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. లంచ్ విరామానికి ముందే ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. తన అద్భుత బౌలింగ్‌తో తొలి సెషన్‌లోనే టీమిండియాకు పైచేయి అందించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ నిలకడగా ఆడుతూ శుభారంభం అందించేలా కనిపించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 43 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారుతున్న దశలో, భారత కెప్టెన్ బంతిని నితీశ్ రెడ్డికి అందించాడు. బౌలింగ్‌కు వచ్చిన నితీశ్, తన మూడో ఓవర్లోనే ఇంగ్లండ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఇన్నింగ్స్ 14వ ఓవర్ వేసిన నితీశ్... ప్రమాదకరంగా ఆడుతున్న బెన్ డకెట్ (23)ను మూడో బంతికి అవుట్ చేశాడు. డకెట్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్ చివరి బంతికి మరో ఓపెనర్ జాక్ క్రాలీ (18)ని కూడా నితీశ్ పెవిలియన్ పంపాడు. నితీశ్ వేసిన బంతిని అంచనా వేయడంలో విఫలమైన క్రాలీ, వికెట్ల వెనుక పంత్‌కే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో ఇంగ్లండ్ 44 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లంచ్ విరామ సమయానికి ఇంగ్లండ్ జట్టు 26.1 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో స్టార్ బ్యాటర్ జో రూట్ (24), ఓలీ పోప్ (16) పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 5 ఓవర్లలో కేవలం 15 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టగా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ వికెట్ల కోసం శ్రమిస్తున్నారు. తొలి సెషన్‌లో నితీశ్ ప్రదర్శనతో భారత శిబిరంలో ఉత్సాహం నెలకొంది.

## విడాకుల వార్తలపై స్పందించిన నయనతార..

* విడాకుల వార్తలపై స్పందించిన నయనతార..



నయనతార దంపతులు విడిపోనున్నారంటూ కోలీవుడ్‌లో ఇటీవల ప్రచారం జరిగింది. విడాకులు తీసుకోబోతున్నారన్న కోణంలో పలు వెబ్‌సైట్లు కథనాలు ప్రచురించాయి. వాటిపై నయనతార తాజాగా స్పందించారు. తన భర్త విఘ్నేశ్ శివన్ తో కలిసి దిగిన ఫొటో షేర్ చేస్తూ.. ''మాపై వచ్చే సిల్లీ న్యూస్ చూసినప్పుడు మా రియాక్షన్ ఇదే'' అంటూ ఆ అసత్య ప్రచారాన్ని ఖండించారు. వైవాహిక బంధం గురించి నయనతార కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు వదంతులకు దారితీసింది. 'తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకోవడం పొరపాటు. నీ భర్త తప్పులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు..' అంటూ పోస్టు పెట్టిన ఆమె కొన్ని గంటల వ్యవధిలోనే దాన్ని డిలీట్ చేశారు. ఆ లోగా స్క్రీన్‌షాట్స్ వైరల్ కావడం గమనార్హం. దీంతో, నయనతార విఘ్నేశ్ విడాకుల రూమర్స్ వచ్చాయి. సినిమాల విషయానికొస్తే.. చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న 'మెగా 157' (వర్కింగ్ టైటిల్), యశ్ 'టాక్సిక్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు నయనతార. ప్రదీప్ రంగనాథన్ హీరోగా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' తెరకెక్కిస్తున్నారు విఘ్నేశ్.



@filmymantramedia ద్వారా షేర్ చేయబడిన తన తాజా పోస్ట్‌తో తమన్నా భాటియా మరోసారి సంచలనం సృష్టిస్తోంది. "ఆమె నలుపు రంగులో అందంగా కనిపిస్తోంది. ఫోటోలో తమన్నా నేలపై కూర్చుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. పూర్తిగా నల్లటి స్ట్రాప్‌లెస్ ఎంసెంబుల్‌ను ధరించింది.

## సినిమా

# మరోసారి హిట్ కాంబో!

పుష్ప-2 హిట్ తో అల్లుఅర్జున్, రష్మికా మందన్నది హిట్ కాంబినేషన్ గా పేరొచ్చింది. అయితే ఈ హిట్ పెయిర్ మరోమారు వెండి తెరపై సందడి చేయబోతున్నట్టు వార్తలొస్తున్నాయి. అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ 500 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఇప్పటికే అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఒక హీరోయిన్ గా దీపిక పదుకొనెని లాక్ చేశారు. దీపిక సినిమాలో చాలా పవర్ ఫుల్ రోల్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇక ఆమెతో పాటు ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తోంది. జాన్వీకపూర్ ని కూడా ఒక ఇంపార్టెంట్ రోల్ కి తీసుకున్నారని టాక్. ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా అవసరం ఉండగా ఆ ఛాన్స్ ని రష్మిక మందన్నకి ఇచ్చారని తెలుస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 1, 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో రష్మిక మందన్న నటించింది. వీళ్లిద్దరి జోడీ సూపర్ హిట్ అనిపించుకుంది. వీళ్లిద్దరూ కలిసి పుష్ప 3 కూడా చేయాల్సి ఉన్నా ఈలోగా అట్లీ సినిమాలో రష్మికని తీసుకుంటున్నారట. రష్మిక సెలక్షన్ అల్లు అర్జున్ వల్లే అని అంటున్నారు.

# పాపం బుట్టబొమ్మ



బుట్టబొమ్మ పూజా హెగ్డే వరుస హిట్లతో దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. అందం, అభినయంతో ఆకట్టుకునే పాత్రలో నటి మెప్పించింది. అయితే స్టార్‌గా టాప్ రేంజ్‌లోకి చేరుకొన్న ఆమె కెరీర్ ఒక్కసారిగా రివర్స్ అయింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దీంతో ఆమె టైం బ్యాడ్ గా మారిపోయింది. ఆమె ఎన్నో ఆశలు పెట్టుకొని డీగ్లామరైజ్డ్ పాత్రలో నటించిన రెట్రో కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. ఇలా వరుస ఫ్లాప్‌లతో ఆమె క్రేజ్ కొంత తగ్గింది. దీంతో తాజాగా ఆమెను తీసుకోబోయిన ధనుష్ కొత్త సినిమాలో దర్శకుడు విఘ్నేష్ రాజా ఆ ఆఫర్‌ను రద్దు చేసి, ఆమె స్థానంలో తాజా క్రేజ్ కలిగిన మలయాళ బ్యూటీ మమితా బైజును ఎంపిక చేశారని సమాచారం. ఈ విషయం కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.





# రెండో శత్రువు

ఒక సినిమాలో కలిసి నటించినప్పుడు హీరో, హీరోయిన్ ఒకరితో ఒకరు చనువుగా ఉండటం సహజం. ఆ చనువు ఎలాంటిది అనే విషయంలో ఎవరి అభిప్రాయం వారికి ఉంటుంది. అలాంటి అభిప్రాయం కాస్త అనుమానాలకు తావిస్తే మాత్రం పరిస్థితులు భిన్నంగా మారుతాయి. ఇప్పుడలాంటి పరిస్థితినే ఎదుర్కొంటుంది గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా. బాలీవుడ్ హీరో షారూక్ ఖాన్‌తో ప్రియాంక చోప్రా ఎఫైర్ సాగించిందని అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. ఆ సమయంలో అభద్రతకు లోనైన షారూక్ భార్య గౌరీ ప్రియాంక చోప్రాకు అవకాశాలు రాకుండా పలువురు దర్శక, నిర్మాతలను ప్రభావితం చేశారని గుసగుసలు వినిపించాయి. ఒకానొక సమయంలో బాలీవుడ్ తనను అనధికారికంగా నిషేధించిందని, తనపై కుట్రలు చేసారని ప్రియాంక చోప్రా కూడా బహిరంగంగా వ్యాఖ్యానించింది. తాజాగా ఈ భామకు హీరో అక్షయ్‌కుమార్ భార్య ట్వింకిల్ ఖన్నా కూడా మరో శత్రువు అనే విషయం బయటపడింది. అక్షయ్ కుమార్‌తో పది సినిమాలు తెరకెక్కించిన దర్శన్ ఓ ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ భార్య ట్వింకిల్ ఖన్నాతో సమస్య ఏర్పడిందని తెలిపాడు. ప్రియాంక చోప్రాతో అక్షయ్ కలిసి పనిచేయడం వల్ల తనకు సమస్యలు తలెత్తాయని వెల్లడించాడు.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.